


ధర్మవరంలో బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ శ్రేణులు, బ్రాహ్మణపల్లిలో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు



తనకల్లులో జోహార్లు అర్పిస్తున్న నాయకులు



బుక్కపట్నంలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నేతలు

మరువలేని నేత వైఎస్సార్



మామిళ్లపల్లిలో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

కనగానపల్లి: మరువలేని మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి అని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి అంకె లక్ష్మన్న అన్నారు. మంగళవారం దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి సందర్భంగా మండలంలోని కనగానపల్లి, మామిళ్లపల్లి, తగరకుంట, భానుకోట, వేపకుంట, బద్దలాపురం, యలకుంట్ల గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ నాయకులు, అభిమానులు వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మామిళ్లపల్లిలో వైఎస్సార్‌సీపీ యూత్ నాయకుడు కె. పరమేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. పలుచోట్ల వృద్ధులు, వికలాంగులకు పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు. వైఎస్సార్‌సీపీ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు గంగుల సుధీర్ రెడ్డి, నియోజకవర్గ యూత్ కన్వీనర్ అమరనాథ రెడ్డి, రైతు విభాగం అధ్యక్షుడు పెద్దిరెడ్డి, జెడ్పీటీసీ మారుతీప్రసాద్, మండల కన్వీనర్ నాగముని, యూత్ కన్వీనర్ అశోక్‌కుమార్, మహిళా విభాగం కన్వీనర్ దివ్య, మాజీ డైరెక్టర్ ప్రభాకర్, సొసైటీ మాజీ అధ్యక్షుడు రామలింగారెడ్డి, భాస్కర్‌గౌడ్ పాల్గొన్నారు.

జోహార్ వైఎస్సార్



బత్తలపల్లి కూడలిలో వైఎస్సార్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ నేతలు

బత్తలపల్లి: నాలుగు రోడ్ల కూడలి వద్ద మంగళవారం వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోటి సురేష్, నియోజకవర్గ కల్చరల్ వింగ్ ప్రెసిడెంట్ షరాబ్ యోగానంద ఆచారీ, మండల కన్వీనర్ మాదిరెడ్డి జయరామిరెడ్డి, ఉపాధ్యక్షులు బ్యాళ్ల పెదయ్య, కోఆప్షన్ మెంబర్ కరీంసాబ్, సర్పంచు చల్లా కరుణాకర్‌నాయుడు, ఉప సర్పంచు కోళ్లమొర్రం చెన్నకృష్ణారెడ్డి, మాజీ సర్పంచు గోపాల్, మాజీ కన్వీనర్ బగ్గిరి బయపరెడ్డి, నాయకులు గుర్రం నరసింహారెడ్డి, కుమ్మర పోతలయ్య, బండి వీరనారప్ప, బోయ సాంబ, బిల్లే సూరీ, సంద్రా రామకృష్ణ, జాంపుల చంద్రమోహన్, మస్తాన్‌వలి, గాంధీ, షేక్షావలి, షాషు, గవ్వల రమణ, రాఘవ, పోతలయ్య, మండల నారాయణ, దివాకర్‌రెడ్డి, మల్లిరెడ్డి, సోమశేఖర్, వెంకటరెడ్డి, చంటి, సురేష్, బ్యాళ్ల సూరీ పాల్గొన్నారు.

ఘన నివాళి



అమడగూరులో వర్ధంతి నిర్వహిస్తున్న నేతలు

ఓడీచెరువు(అమడగూరు): వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా అమడగూరులో మంగళవారం వైఎస్సార్‌సీపీ శ్రేణులు వైఎస్సార్ విగ్రహానికి క్షీరాభిషేకం నిర్వహించారు. పార్టీ మండల కన్వీనర్ తనకంటి జయప్ప, మాజీ జెడ్పీటీసీ పొట్టా పురుషోత్తం రెడ్డి ,కె.శివశంకర్ రెడ్డి, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి శేషు రెడ్డి, ఎంపీటీసీ నాగరాజు, మాజీ కన్వీనర్ సూర్యనారాయణ రెడ్డి, ఎంపీటీసీలు నాగరాజు, సురేందర్ రెడ్డి, ఆదినారాయణ, మధుసూదన్‌రాజు, ఎస్.పాల్, సర్పంచులు శ్రీధర్ రెడ్డి, ఆదినారాయణ, నక్కల చిన్నప్ప, లోకేశ్వర్‌రెడ్డి, మీసాల నాగరాజు, ఫక్కీర్ రెడ్డి, మల్లికార్జున పాల్గొన్నారు

బాధిత కుటుంబాలకు పరామర్శ



లావణ్య కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి

ముదిగుబ్బ: ముదిగుబ్బ పట్టణంలోని పాతూరుకు చెందిన వేలూరు సూర్యనారాయణ కుమార్తె లావణ్య ఇటీవల అనారోగ్య సమస్యలతో మృతి చెందింది. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి మంగళవారం సూర్యనారాయణ ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. లావణ్య మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. అంబేడ్కర్ కాలనీకి చెందిన రామాంజి కుమారుడు గణేష్ అనారోగ్యంతో మృతి చెందాడు. మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి రామాంజి ఇంటికి వెళ్లి పరామర్శించి ధైర్యం చెప్పారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి ఇందుకూరి నారాయణరెడ్డి, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ భాస్కర్, నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు జయమ్మ, మండల ఉపాధ్యక్షులు చంద్ర, శ్రావణ్ కుమార్, సర్పంచ్‌లు ప్రభాకర్‌రెడ్డి, ఎంపీటీసీలు శివారెడ్డి, నాయకులు చంద్రాయుడు, కసిరెడ్డి కృష్ణారెడ్డి, కిరణ్‌మోహన్‌రెడ్డి, రామ్మోహన్‌రెడ్డి, లోకేశ్వర్‌రెడ్డి, నారాయణ, రామక్రిష్ణ, మస్తానమ్మ, లక్ష్మీదేవి, పార్వతి, రామాంజి, అంజి, ఆనందు పాల్గొన్నారు.

సంక్షేమ ప్రదాత వైఎస్సార్



రామగిరిలో వైఎస్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న వైఎస్ఆర్ సీపీ నాయకులు



తలుపులలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేస్తున్న నాయకులు



నల్లచెరువులో ర్యాలీ నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ శ్రేణులు



తాడిమర్రిలో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న దృశ్యం

ధర్మవరం: సంక్షేమ ప్రదాత దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి అని వక్తలు పేర్కొన్నారు. వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా మంగళవారం మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి ఆదేశాలతో ఎస్‌బీఐ కాలనీ నుంచి బైక్‌లపై ర్యాలీగా వైఎస్సార్‌సీపీ శ్రేణులు పీఆర్‌టీ సర్కిల్‌కు చేరుకుని అక్కడున్న వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా వైఎస్సార్ ఉమ్మడి ఏపీకి చేసిన సేవలను కొనియాడారు. వైఎస్సార్‌సీపీ జిల్లా అధికార ప్రతినిధి గుర్రం శ్రీనివాస్‌రెడ్డి, పట్టణాధ్యక్షుడు బాలిరెడ్డి, మున్సిపల్ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చందమూరి నారాయణరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు మాసపల్లి సాయికుమార్, కౌన్సిలర్లు, నాయకులు షేక్ చాంద్‌బాషా, గజ్జల శివ, గోరకాటి పురుషోత్తంరెడ్డి, తేజ, కోఆప్షన్ సభ్యుడు బూశెట్టి రామకృష్ణ, మేడాపురం వెంకటేష్, చిగిచెర్ల ప్రభాకర్‌రెడ్డి, కత్తె పెద్దన్న, బ్రహ్మయ్య, కేతా లోకేష్, చింతాయల్లయ్య, కడప రంగస్వామి, బాలంగోపాల్, ఎస్వీ రమణారెడ్డి ఎస్పీ బాషా, రాయపాటి రామకృష్ణ, మద్దిలేటి మల్లికార్జున, దేవరకొండ రమేష్, చెలిమి రామయ్య, బైముతక రమణ, కొండ్రెడ్డి రమణారెడ్డి, కడపల ఈశ్వరరంగ, సుభాన్, బడన్నపల్లి నర్సింహులు, జింకా కంబగిరి, గుండా ఈశ్వరయ్య, చెన్నంపల్లి తిరుమల, కాంట్రాక్టర్ ఆదినారాయణరెడ్డి, ఏలకుంట్ల లక్ష్మీనారాయణ, పోతుకుంట రామయ్య, వైఎస్సార్ విద్యార్థి విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి వేముల అమర్‌నాథ్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు పురుషోత్తంరాయల్‌తదితరులు పాల్గొన్నారు.

ధర్మవరం రూరల్: నాగలూరు, గొట్లూరు, తుమ్మల, రావులచెరువు, పోతులనాగేపల్లి, పోతుకుంట, కుణుతూరు, రేగాటిపల్లి, దర్మపురి, ఏలుకుంట్ల, దర్శనమల, సుబ్బారావుపేట, బడన్నపల్లి, మల్కాపురం, చిగిచెర్ల, వసంతపురం, మల్లాకాలువ, ఓబుళనాయనపల్లిలో మంగళవారం వైఎస్సార్ వర్ధంతి నిర్వహించారు.

తాడిమర్రి: వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా స్థానిక వైఎస్సార్ విగ్రహానికి వైఎస్సార్ సీపీ శ్రేణులు పూలమాలలు వేసి నివాళులర్పించాయి. సింగిల్ విండో మాజీ అధ్యక్షుడు పొరాళ్ల విజయ భాస్కర్ రెడ్డి, బీసీ సెల్ నియోజక వర్గ అధ్యక్షులు కుంటాల పుల్లయ్య, మండల కన్వీనర్ ఆర్వేటి రామాంజనేయులు, సచివాలయ కన్వీనర్ అల్లే సాయినాథ్‌రెడ్డి, గుజ్జల హనుమంతు, కొండారుపల్లి విశ్వనాథ్, కో–ఆప్షన్ సభ్యులు బాబాఫక్రొద్దీన్ పాల్గొన్నారు.

ముదిగుబ్బ: మండల కేంద్రంలో మంగళవారం వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా వైఎస్సార్‌సీపీ శ్రేణులు వైఎస్సా విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర సేవాదళ్ కార్యదర్శి ఇందుకూరి నారాయణరెడ్డి, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ భాస్కర్, మహిళా అధ్యక్షురాలు జయమ్మ, మండల ఉపాధ్యక్షులు చంద్ర, శ్రావణ్‌కుమార్, సర్పంచ్ ప్రభాకర్‌రెడ్డి, ఎంపీటీసీ శివారెడ్డి, నాయకులు చంద్రాయుడు, కసిరెడ్డి కృష్ణారెడ్డి, కిరణ్‌మోహన్‌రెడ్డి, రామ్మోహన్‌రెడ్డి, లోకేశ్వర్‌రెడ్డి, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

గాండ్లపెంట: మండల కేంద్రంలోని వైఎస్సార్ కూడలి వద్ద మంగళవారం వైఎస్సార్ వర్ధంతి నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు వైఎస్సార్ సేవలను కొనియాడారు. కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ గజ్జల రవీంద్రారెడ్డి, జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు ఫయాజ్‌అలీ, మాజీ జెడ్పీటీసీ భాస్కర్ రెడ్డి, మాజీ ఎంపీపీ తాతం జగన్మోహన్, బీసీ కన్వీనర్ లక్ష్మీనరసింహాగౌడ్, వైస్ కన్వీనర్ శంకర్ నాయుడు, యూత్ కన్వీనర్ రవిచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తనకల్లు: మండల కేంద్రంలోని నూతన గ్రామ సచివాలయం భవనం వద్ద మంగళవారం వైఎస్సార్ వర్ధంతి నిర్వహించారు. మండల కన్వీనర్ అశోక్ రెడ్డి, మహిళా కన్వీనర్ విజయలక్ష్మీ, నాయకులు భక్తవత్సలరెడ్డి, సంజీవరెడ్డి, బీఎస్ కలాం, నిజాం, బాల్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు ముస్తఫా, కమిటీ సభ్యులు కరే నరేంద్ర, సూర్యనారాయణ, లక్ష్మీరెడ్డి, రామకృష్ణ, లక్ష్మయ్య, సుధాకర్, ప్రభాకర్‌రెడ్డి, బయారెడ్డి, రమణారెడ్డి, చంద్రమోహన్ పాల్గొన్నారు.

నల్లచెరువు: స్థానిక వ్యవసాయ కార్యాలయం నుంచి వైఎస్సార్ కూడలి వరకూ వైఎస్సార్ సీపీ శ్రేణులు భారీ ర్యాలీ నిర్వహించారు. పార్టీ మండల కన్వీనర్ మొండెం రవికుమార్‌రెడ్డి, వైస్ కన్వీనర్ రఫీ, టెంపుల్ మాజీ చైర్మన్ ఆనంద్‌రెడ్డి, సర్పంచులు సోనాలమ్మ, యూసుఫ్, ఎంపీటీసీలు భాస్కర్‌రెడ్డి, సీనియర్ నాయకులు నరసింహారెడ్డి, పోరెడ్డి వెంకటరెడ్డి, కె. రమణారెడ్డి, ఎం, క్రిష్ణారెడ్డి, మాధవరెడ్డి, ఎస్టీసెల్ నాయకులు హైటెక్ రమణ, రైతు విభాగం మండల అధ్యక్షుడు సూర్యశేఖర్‌రెడ్డి, డైరెక్టర్లు ఆదిమూర్తి, గోవిందురెడ్డి మైనార్టీ నాయకులు నజీర్, బాబాఖాన్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌పీకుంట: మండల కేంద్రంలోని వైఎస్సార్ కూడలి వద్ద వైఎస్సార్ వర్ధంతి నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ కొత్తరంగారెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీ శ్రేణులు వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వైఎస్సార్‌సీపీ సీనియర్ నేత రామచంద్రారెడ్డి, టి.జగదీశ్వర్‌రెడ్డి, వైస్‌ఎంపీపీ కేశవరెడ్డి, ఎంపీటీసీ తిమ్మారెడ్డి, కోఆప్షన్ సభ్యుడు సుభహాన్ సీనియర్ నాయకులు రామచంద్రారెడ్డి, టి.జగదీశ్వర్‌రెడ్డి, ఎం.పుల్లారెడ్డి, ఆదినారాయణరెడ్డి, తిరుమలనాయుడు, బయారెడ్డి, ఓబుళరెడ్డి, ఉపసర్పంచులు భాస్కర్‌రెడ్డి, సోమిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తలుపుల : అనేక సంక్షేమ పథకాలను అమలు చేసి దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్ పేదలకు ఆపద్బాంధవుడిగా నిలిచారని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ వజ్ర భాస్కర్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని వైఎస్సార్ విగ్రహం వద్ద పార్టీ మండల కన్వీనర్ ఫయాజ్ అహమ్మద్ ఆధ్వర్యంలో మంగళవారం వర్ధంతి నిర్వహించారు. ఎంపీపీ రఫినాయక్, వైఎస్సార్‌సీపీ జిల్లా యాక్టివిటీ కార్యదర్శి చెన్నక్రిష్ణారెడ్డి, మాజీ సర్పంచ్ సూర్యనారాయణరెడ్డి, మండల ఉపాధ్యక్షులు జయరాం, మదుసూదన్‌రెడ్డి, సర్పంచ్‌లు మల్లినాయుడు, వెంకటపతినాయుడు, జనరల్ సెక్రటరీ యరమరెడ్డి తదితరులు పాల్గొన్నారు. బి.కొత్తపల్లి మాజీ ఎంపీపీ రామిరెడ్డి, వెంకటపతి నాయుడు ఆధ్వర్యంలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

పుట్టపర్తి టౌన్: బ్రాహ్మణపల్లిలో మంగళవారం వైఎస్సార్ సీపీ శ్రేణులు వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించాయి. వైఎస్సార్‌సీపీ రాష్ట్ర మహిళా కార్యదర్శి సాయిలీల, మున్సిపల్ చైర్మన్ తుంగా ఓబుళపతి, పట్టణ కన్వీనర్ రవి నాయక్, ఉపాధ్యక్షులు చింతాశ్రీధర్‌రెడ్డి, భాస్కర్, కౌన్సిలర్లు చెరువు భాస్కర్‌రెడ్డి, పవన్‌కుమార్, పట్టణ, మండల మాజీ కన్వీనర్లు రంగారెడ్డి, గంగాద్రి, మైనారిటీ అధ్యక్షులు నిజాంవలి, మున్సిపాలిటీ యూత్ వింగ్ అధ్యక్షుడు సందీప్‌నాయకుడు, ప్రచార కమిటీ అధ్యక్షుడు గోపాల్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్ నారాయణరెడి పాల్గొన్నారు.

పుట్టపర్తి అర్బన్: పెడపల్లిలో వైఎస్సార్ విగ్రహం వద్ద మంగళవారం వైఎస్సార్ వర్ధంతి నిర్వహించారు. ఎంపీపీ ఏవీ రమణారెడ్డి, వైస్ సర్పంచ్ శ్రీనివాసులు, లాయర్ సతీష్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

ఓడీచెరువు: వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలోని వైఎస్సార్ విగ్రహానికి వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ లక్ష్మీరెడ్డి ఆధ్వర్యంలో క్షీరాభిషేకం నిర్వహించారు. ఎంపీపీ తుమ్మల పర్వీన్ భాను, జెడ్పీటీసీ కుర్లి దామోదర్‌రెడ్డి, టౌన్ కన్వీనర్ కోళ్ల కృష్ణారెడ్డి, సర్పంచులు గోవిందు, జగన్ మోహన్‌చౌదరి, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వెంకట రంగారెడ్డి, కుర్లి నరిసిరెడ్డి, ఎద్దుల సతీష్ రెడ్డి, అంజినప్ప తదితరులు పాల్గొన్నారు.

పుట్టపర్తి: వైఎస్సార్ వర్ధంతిని పురస్కరించుకుని బుక్కపట్నం తేరు కూడలి ఉన్న వైఎస్ రాజశేఖర రెడ్డి విగ్రహానికి వైఎస్సార్‌షీపీ మండల కన్వీనర్ కొత్తకోట కేశప్ప,రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సుధాకర్ రెడ్డి తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. మారాలలో 400 మందికి అన్నదానం చేపట్టామని రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సుధాకర్‌రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ నాగలక్ష్మమ్మ,రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి కుండ్ల కిష్టయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు సిద్దరాంపురం కేశప్ప, సచివాలయాల కన్వీనర్ గోవర్ధన్‌రెడ్డి, జిల్లా వ్యవసాయ సంఘం సలహా మండలి మాజీ అధ్యక్షుడు ఆవుటాల రమణారెడ్డి, సొసైటీ మాజీ అధ్యక్షుడు రామలింగారెడ్డి, మండల మహిళా అధ్యక్షురాలు పుష్ప, మైనార్టీ కన్వీనర్ రఫీ, పార్టీ మండల ఉపాధ్యక్షుడు రంగారెడ్డి, గోనికవారిపల్లి సర్పంచ్ గోవిందరెడ్డి,విజయారెడ్డి,బట్టల కేశప్ప, నియోజకవర్గ యూత్ కన్వీనర్ ధర్మతేజరెడ్డి పాల్గొన్నారు.

నల్లమాడ: వైఎస్సార్ వర్ధంతిని పురస్కరించుకుని స్థానిక వైఎస్సార్ కూడలి మండల కన్వీనర్ చిట్టిబాల ఆదినారాయణరెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నవాళులర్పించారు. మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి తండ్రి, మాజీ రెస్కో చైర్మెన్ దుద్దుకుంట వెంకట్రామిరెడ్డి వైఎస్సార్ సేవలను కొనియాడారు. వైఎస్సార్ సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి టీడీ కేశవరెడ్డి, మైనార్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి ఎస్‌హెచ్ బాషా, ఎంపీపీ డుంగావత్ సునీతాబాయి, వైస్ ఎంపీపీ కె. సూర్యనారాయణ, మాజీ మండల కన్వీనర్లు పొరకల రామాంజినేయులు, కుళ్లాయినాయక్, సర్పంచ్‌లు కుళ్లాయప్ప, బొజ్జేనాయక్, లింగమూర్తి, నరసింహమూర్తి తదితరులు పాల్గొన్నారు.

రామగిరి: మండల కేంద్రంలో వైఎస్సార్ సీపీ నాయకులు మంగళవారం వైఎస్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం స్థానిక ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పాలు, బ్రెడ్డు పంపిణీ చేశారు. మండల కన్వీనర్ మీనుగ నాగరాజు, నాయకుడు నరసింహారెడ్డి, వెంకటరెడ్డి, ఆదిరెడ్డి, ఓబిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చెన్నేకొత్తపల్లి: వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా మంగళవారం మండల కేంద్రంలోని న్యామద్దెల సర్కిల్‌లో ఉన్న వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అలాగే ప్యాదిండి, మేడాపురం, బసంపల్లి గ్రామాల్లో వైఎస్సార్ వర్ధంతి నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో జెడ్పీటీసీ గోవిందరెడ్డి, మండల కన్వీనర్ డోలా రామచంద్రారెడ్డి, ఎంపీపీ అంజలి, నాయకులు రామక్రిష్ణారెడ్డి, సత్యనారాయణరెడ్డి, ఎస్టీడీ శ్రీనివాసరెడ్డి, నరసింహారెడ్డి, ప్రకాష్‌రెడ్డి, పవన్‌కుమార్‌రెడ్డి, తాతిరెడ్డి, గోపాల్‌రెడ్డి, కిష్ట అక్కులప్ప, గాలిమిషన్ వెంకటేష్, క్రిష్ణమూర్తి, నాగార్జున, రాము, మారుతీప్రసాద్, శ్రీనివాసరెడ్డి, అంజినేయులు, లింగారెడ్డి, ఆదిరెడ్డి, మంజునాథ్, వెంకట్రామిరెడ్డి, లక్ష్మీనారాయణరెడ్డి, అగ్గి ముత్యాలరెడ్డి, సర్పంచ్‌లు చెన్నారెడ్డి, రామాంజనేయులు, క్రిష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

పేదల పాలిట పెన్నిధి వైఎస్సార్



కదిరిలో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న మక్బూల్, వైఎస్సార్‌సీపీ శ్రేణులు

కదిరి టౌన్: అనేక సంక్షేమ పథకాలను అమలు చేసి దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి పేదల పెన్నిధిగా నిలిచారని వైఎస్సార్ సీపీ కదిరి నియోజకవర్గ సమన్వయకర్త బీఎస్ మక్బూల్ అహ్మద్ పేర్కొన్నారు. వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా వైఎస్సార్‌సీపీ కార్యాలయం నుంచి ఆయన పార్టీ శ్రేణులతో కలిసి మున్సిపల్ కార్యాలయం వరకూ భారీ ర్యాలీ చేపట్టారు. ఈసందర్భంగా వైఎస్సర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వైఎస్సార్ ఉమ్మడి ఏపీకి చేసిన సేవలను కొనియాడారు. ఆరోగ్యశ్రీ, 108, ఫీజు రీయింబర్స్‌మెంట్, జలయజ్ఞం లాంటి పథకాలతో సంక్షేమ ప్రదాతగా నిలిచారని గుర్తు చేశారు. మాజీ ఎమ్మెల్యే అత్తార్ చాంద్‌బాషా, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ వజ్ర భాస్కర్‌రెడ్డి, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి లింగాల లోకేశ్వర్‌రెడ్డి, పట్టణాధ్యక్షుడు షేక్ బాబ్జాన్, ఎంపీపీ అమర్‌నాథ్‌రెడ్డి, మండల కన్వీనర్లు రవికుమార్‌రెడ్డి, మణికంఠనాయక్, రంగారెడ్డి, ఫయాజ్, రవీంద్రరెడ్డి, అశోక్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ శ్రేణులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా పట్టణానికి చెందిన రిటైర్డ్ టీచర్ వెంకటరెడ్డి స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో బాలింతలకు బ్రెడ్డు, పండ్లు పంపిణీ చేశారు.



గాండ్లపెంటలో...



పుట్టపర్తి మండలం పెడపల్లిలో...



ఓడీచెరువులో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నేతలు



ఎన్‌పీకుంటలో...



చెన్నేకొత్తపల్లిలో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు, అభిమానులు

సంక్షిప్త సమాచారం

వాలీబాల్ పోటీల్లో ప్రతిభ



క్రీడాకారులను అభినందిస్తున్న దృశ్యం

ధర్మవరం: గతనెలలో నెల్లూరు జిల్లా కావలి డీబీఎస్ ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన వాలీబాల్ పోటీల్లో యశోద పాఠశాల విద్యార్థులు మూడో స్థానం కైవసం చేసుకున్నారని పాఠశాల డైరెక్టర్ పృధ్విరాజ్, ప్రిన్సిపల్ అనూప్ తెలిపారు. స్థానిక యశోద పాఠశాలలో మంగళవారం వాలీబాల్‌లో రాణించిన విద్యార్థులు జశ్వంత్, రక్షిత్‌రెడ్డి, హర్ష, వరుణ్, మోక్షిత్‌రాజ్‌నాయక్, తేజేష్ 3సైడ్ వాలీబాల్‌లో మూడో స్థానంలో నిలిచారన్నారు. ఈసందర్భంగా వారు విద్యార్థులను అభినందించారు.

నేత్రదానం చేసేవారిని ప్రోత్సహించాలి

బత్తలపల్లి: నేత్రదానం చేసేవారిని ప్రోత్సహించాలని స్థానిక పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ అరుణ్‌కుమార్, ఆప్తాలమిక్ ఆఫీసర్ ఉరుకుందప్ప పేర్కొన్నారు. మంగళవారం పీహెచ్‌సీలో ఆశా డే, జాతీయ నేత్రదాన పక్షోత్సవాలపై ఆశా వర్కర్లకు, వైద్య సిబ్బందికి అవగాహన కార్యక్రమంతోపాటు ర్యాలీ చేపట్టారు. నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి అరుణ్‌కుమార్, డీపీహెచ్‌ఎన్ వీరమ్మ పోషకాహారం, జాతీయ నేత్రదానం, క్షయవ్యాధిపై అవగాహన కల్పించారు.

గ్రామాల్లో ఆర్డీఓ పర్యటన

తాడిమర్రి: మర్రిమాకులపల్లి, చిన్నచిగుళ్లరేవు, పెద్దకోట్ల గ్రామాల్లో ఆర్డీఓ మహేష్ కుమార్ మంగళవారం పర్యటించారు. తహసీల్దార్ భాస్కర్‌రెడ్డి, ఎంపీడీఓ వెంకట రంగారావుతో కలసి పారిశుద్ధ్యం, సీసీ రోడ్ల నిర్మాణం, విద్యుత్ స్తంభాల ఏర్పాట్లను పరిశీలించారు. గ్రామాల్లో అభివృద్ధి పనులను త్వరతగతిన పూర్తీ చేయాలని ఆయన అధికారులకు ఆదేశించారు. అనంతరం ఆయన పెద్దకోట్ల గ్రామంలో డాటెడ్ ల్యాండ్‌కు సంబంధించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ పమిద ఫర్వీన్, ట్రాన్స్‌కో ఏఈ శివయ్య, మండల సర్వేయర్ నగేష్ పాల్గొన్నారు.

టెన్నీకాయిట్ జిల్లా జట్టుకు తాడిమర్రి విద్యార్థులు



జిల్లా జట్టుకు ఎంపికైన విద్యార్థులు

తాడిమర్రి: సీనియర్ టెన్నీకాయిట్ జిల్లా జట్టుకు తాడిమర్రి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు విద్యార్థులు ఎంపికయ్యారు. అనంతపురంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆదివారం జిల్లా జట్టుకు ఎంపిక కోసం జరిగిన పోటీల్లో పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న ఫిర్మల, వర్షిణి, శరణ్య, అర్చన ఉత్తమ ప్రతిభ కనబరచడంతో సెలెక్షన్ కమిటీ సభ్యులు జిల్లా జట్టుకు ఎంపిక చేశారు. వీరు ఈనెల 13, 14 తేదీల్లో కోనసీమ జిల్లా మండపేటలో జరిగే రాష్ట్రస్థాయి సీనియర్ టెన్నీకాయిట్ పోటీల్లో పాల్గొంటారని హెచ్‌ఎం అరుణ, పీడీ అమరాంజనేయులు, పీఈటీ ప్రతాప్ తెలిపారు.

ఒకే ఈతలో రెండు దూడలు



రెండు దూడలకు జన్మనిచ్చిన ఆవుతో రైతు

తాడిమర్రి: ఏకపాదంపల్లిలో పసలూరు కుళ్లాయప్ప అనే రైతుకు చెందిన ఆవు ఒకే ఈతలో రెండు దూడలకు జన్మనిచ్చింది. సాధారణంగా ఆవులు, గేదెలు ఒక ఈతకు ఒక దూడకు మాత్రమే జన్మనిస్తాయి. అయితే కుళ్లాయప్పకు చెందిన నాటి ఆవు రెండు పెయ్య దూడలకు జన్మనివ్వడం, అవి రెండూ ఎంతో ఆరోగ్యంగా ఉండటంతో వారి కుటుంబంలో ఆనందం నిండుకుంది.

ఉత్తమ ఉపాధ్యాయులకు ఆత్మీయ పురస్కారాలు

ధర్మవరం అర్బన్: ఉత్తమ ప్రభుత్వ ఉపాధ్యాయుల్లో 66 మందిని ఎంపిక చేసి ఆత్మీయట్రస్ట్ ఆధ్వర్యంలో ఆత్మీయ పురస్కారాలు అందించడం హర్షణీయమని ఎంఈఓలు రాజేశ్వరి, గోపాల్‌నాయక్ తెలిపారు. పట్టణంలోని ఎమ్మార్సీలో మంగళవారం ఆత్మీయ ట్రస్ట్ చైర్మన్, యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి శెట్టిపి జయచంద్రారెడ్డి ఆధ్వర్యంలో ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలకు ఎంపికైన జాబితాను ఎంఈఓలు ఆవిష్కరించారు. ఈనెల 7న పట్టణంలోని ఎన్జీఓ హోంలో ఉత్తమ ఉపాధ్యాయులకు ఆత్మీయ పురస్కారాలు అందించనున్నట్లు జయచంద్రారెడ్డి తెలిపారు. యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి రామకృష్ణనాయక్, నాయకులు ఆంజనేయులు, లక్ష్మయ్య పాల్గొన్నారు.